
సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ
ఆదివారం । 23 । జూలై । 2023



రూ.50 వేల విరాళం

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి వారి నిత్యాన్నదానం ట్రస్టుకు గుంటూరి సురేష్, శ్రీదేవి దంపతులు (కాకినాడ) శనివారం రూ.50,011 విరాళం సమర్పించారు.



డెల్టాలకు నీరు

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి శనివారం తూర్పు డెల్టాకు 4 వేలు, మధ్య డెల్టాకు 2,600, పశ్చిమ డెల్టాకు 5,500 క్యూసెక్కుల చొప్పున నీటిని వదిలారు.

శ్రీకృష్ణ మందిర్ నిర్మాణానికి..



అయినవిల్లి: నల్లచెరువు గ్రామంలో అంతర్జాతీయ శ్రీకృష్ణ మందిర్ నిర్మాణానికి దూనబోయిన ప్రసన్న కుమార్ (కొత్తపేట మండలం వానపల్లి శివారు కోతుల తోట) శనివారం రూ.50 వేలు విరాళం సమర్పించారు.

న్యూస్‌రీల్

వాడపల్లి వెంకన్నకు రూ.23 లక్షల ఆదాయం



వేంకటేశ్వరస్వామి దర్శనానికి క్యూకట్టిన భక్తులు

ఆత్రేయపురం: వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి శనివారం వివిధ సేవల ద్వారా రూ.23,11,443 ఆదాయం సమకూరింది. కరెన్సీ నోట్లు, తామర తదితర పుష్పాలతో అలంకరించిన స్వామివారిని సుమారు 30 వేలు మంది భక్తులు దర్శించుకున్నారు. ఈ నెల 26న స్వామి వారి హుండీల ఆదాయం లెక్కిస్తామని ఆలయ ఈఓ సత్యనారాయణరాజు తెలిపారు.

బాలబాలాజీ ఆలయానికి భక్తజనవాహిని

మామిడికుదురు: గోదావరి వరద భయం వెన్నాడుతున్నప్పటికీ అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామివారి దర్శనానికి శనివారం భక్తులు భారీగా తరలి వచ్చారు. పవిత్ర వైనతేయ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. స్వామివారికి తలనీలాలు, ముడుపులు, మొక్కుబడులు సమర్పించారు. ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేశా రు. స్వామి వారికి వివిధ సేవల ద్వారా రూ.2.24 లక్షలు ఆదాయం సమకూరింది. ఇందులో లడ్డూ ప్రసాదం, దర్శనం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.1.58 లక్షలు, నిత్యాన్నదానం ట్రస్టుకు విరాళాలుగా రూ.65,578 వచ్చాయని ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ఆలయ ఈఓ జి.మాధవి తెలిపారు. స్వామి వారిని 3,481 మంది దర్శించుకున్నారని, 2,694 మంది అన్నప్రసాదం స్వీకరించారని చెప్పారు.

బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

ముమ్మిడివరం: ఆరు నుంచి పద్దెనిమిదేళ్ల వయస్సు ఉన్న పిల్లలందరూ బడిలో చదువుతూ ఉండేలా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ఎం.కమలకుమారి ఆదేశించారు. ఎంఈఓలు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లతో తన కార్యాలయంలో శనివారం ఆమె సమీక్ష నిర్వహించారు. బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉన్నప్పుడే 100 శాతం గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జీఈఆర్) సాధ్యమవుతుందని అన్నారు. సచివాలయ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అసిస్టెంట్ల సహకారంతో జీఈఆర్ సాధనకు కృషి చేయాలని సూచించారు. పదో తరగతి ఫెయిలైన విద్యార్థులను జీఈఆర్‌లో భాగంగా తిరిగి పాఠశాలల్లో చేర్చుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతి విద్యార్థీ యూనిఫాం, షూ ధరించి వచ్చేటట్లుగా ఎంఈఓలు పర్యవేక్షించాలని చెప్పారు. సమావేశంలో రామచంద్రపురం డీవైఈఓ పి.షాలెంరాజు, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ బొజ్జా రమణశ్రీ, ఏఎల్ఎస్ కో ఆర్డినేటర్ డి.రమేష్‌బాబు, సీఎంఓ బీవీవీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

తగ్గని గోదావడి

- ఎగువన తగ్గుతూ.. దిగువన నిలకడగా ప్రవాహం
- ముక్తేశ్వరం కాజ్‌వే పైకి చేరిన నీరు
- నేడు మళ్లీ పెరిగే అవకాశం



మామిడికుదురు: అప్పనపల్లిలో వరద గోదారిలో కూలిపోయిన కొబ్బరి చెట్లు

సాక్షి, అమలాపురం: జిల్లాలో గోదావరి ఉధృతి ఇంకా తగ్గలేదు. ఎగువన భద్రాచలం, ధవళేశ్వరం వద్ద వరద తగ్గుముఖం పడుతూండగా, దిగువన కోనసీమలో నిలకడగా ప్రవహిస్తోంది. జిల్లాలో గురువారం రాత్రి వరద ఉధృతి స్వల్పంగా పెరగగా.. శుక్రవారం మధ్యాహ్నం వరకూ నిలకడగానే కొనసాగుతోంది. సాయంత్రం నుంచి ఎగువన వరద తగ్గుతూండటంతో లంకవాసులు ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే మహారాష్ట్ర, తెలంగాణలోని గోదావరి పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తూండటం వారిని ఆందోళన గురి చేస్తోంది. శనివారం ఉదయం 5 గంటలకు ధవళేశ్వరంలోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ 175 గేట్లు ఎత్తి 9,60,870 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడిచిపెట్టారు. ఇక్కడ నీటి ఉధృతి శనివారం క్రమేపీ తగ్గుముఖం పట్టింది. బ్యారేజీ వద్ద శుక్రవారం రాత్రి 7 గంటలకు 11.70 అడుగులకు చేరిన నీటిమట్టం శనివారం తెల్లవారుజామున 4 గంటల వరకూ అదే స్థాయిలో నిలకడగా కొనసాగింది. అనంతరం క్రమేపీ తగ్గుతూ మధ్యాహ్నం 12 గంటలకు 11.20 అడుగులకు, రాత్రి 7 గంటలకు మరింత తగ్గుతూ 10.80 అడుగులకు చేరింది. 8,56,185 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడిచిపెట్టారు. డెల్టా కాలువలకు 12,100 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

భద్రాచలం వద్ద మరోసారి..

మరోపక్క ఎగువన భద్రాచలంలో కూడా గోదావరి నీటిమట్టం 40.40 అడుగులకు తగ్గింది. అయితే, ఇక్కడ తగ్గినట్టే తగ్గి మరోసారి వరద ఉధృతి పెరుగుతోంది. ఫలితంగా ధవళేశ్వరం వద్ద ఆదివారం నీటి ఉధృతి కొంత మేర పెరిగే అవకాశం ఉంటుందని ఇరిగేషన్ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనిపై జిల్లా వాసులు ఆందోళన చెందుతున్నారు. వరద పరిస్థితిని ధవళేశ్వరంలోని ఫ్లడ్ కంట్రోల్ రూమ్ నుంచి అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.



పి.గన్నవరం: బూరుగులంక రేవులో పడవలపై వెళ్తున్న ప్రజలు

నీట మునిగిన కాజ్‌వే

అయినవిల్లి మండలం ముక్తేశ్వరం వద్ద ఎదురుబిడిం కాజ్‌వే తెల్లవారుజామున నీట మునిగింది. అయితే వాహనాల రాకపోకలు యథాతథంగానే కొనసాగుతున్నాయి. పి.గన్నవరం మండలం జి.పెదపూడిలంక, ఊడిమూడిలంక, బూరుగులంక, అరిగెలవారిపేట, పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండల పరిధిలోని పెదమల్లంక, అనగార్లంకలకు వెళ్లే దారి కొట్టుకుపోయింది. కనకాయలంక కాజ్‌వే ఇంకా ముంపులోనే ఉండటంతో కనకాయలంక, పుచ్చల్లంకలకు వాసులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

ఒంటరిగా ఎదుర్కొనే దమ్ము లేకే పొత్తులకు వెంపర్లాట

- అవినీతికి తావు లేని వ్యవస్థలపై బురద
- ప్రతిపక్షాలపై టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి విమర్శ



విలేకర్లతో మాట్లాడుతున్న టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

తాళ్లరేవు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనే దమ్ము లేకనే ప్రతిపక్షాలు పొత్తులంటూ వెంపర్లాడుతున్నాయని, ఎంతమంది కలసి వచ్చినా సీఎంకు సరిపోరని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పిల్లంకలో వైఎస్సార్ సీపీ నేత చింతలపాటి శ్రీనివాసరాజు నివాసంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల నుంచి సంపూర్ణ ఆశీర్వాదం ఉందన్నారు. ఆయనను ఒంటరిగా ఎదుర్కోలేకనే ప్రతిపక్ష నాయకులు పొత్తులంటూ వెంపర్లాడుతూ మతి తప్పి మాట్లాడుతున్నారని విమర్శించారు. 'ప్రతిపక్షాలు ఇద్దరు కలిసి వచ్చినా రెడీయే.. ముగ్గురు కలిసి వచ్చినా లేక నాలుగో వ్యక్తి రామోజీరావుతో కలసి వచ్చినా సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. ప్రజలందరూ తమకు అండగా ఉన్నారని, రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని చెప్పారు. అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న వలంటీర్ వ్యవస్థపై కావాలనే బురద చల్లుతున్నారని సుబ్బారెడ్డి అన్నారు. గత రెండేళ్లుగా తమ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై వ్యక్తిగతంగా దాడి చేయడం ప్రతిపక్షాలకు, కొన్ని పత్రికలకు ఆనవాయితీగా మారిందని గుర్తు చేశారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య వెనుక ఎవరున్నారనేది న్యాయస్థానాలు నిగ్గు తేలుస్తాయన్నారు. ఎటువంటి ఆధారాలూ లేకపోయినా గూగుల్ టేక్ అవుట్ అంటూ సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసిందని, తమకు న్యాయస్థానాలపై నమ్మకముందని, తప్పకుండా న్యాయం జరుగుతుందని విలేకర్ల ప్రశ్నకు సమాధానంగా సుబ్బారెడ్డి చెప్పారు. విలేకర్ల సమావేశంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్ తదితరులు ఉన్నారు.

మిస్ సుప్రనేషనల్ ఆసియాగా కోనసీమ అమ్మాయి



మిస్ సుప్రనేషనల్ ఆసియా కిరీటాన్ని ధరిస్తున్న ప్రగ్న్య

అమలాపురం టౌన్: గత నెలలో పోలెండ్ దేశంలో జరిగిన అందాల పోటీల్లో కోనసీమకు చెందిన అమ్మాయి ప్రగ్న్య అయ్యగారి (21) మిస్ సుప్రనేషనల్ కిరీటాన్ని కైవసం చేసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిరపడిన ప్రగ్న్య సొంతూరు అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు. దాదాపు 25 ఏళ్ల కిందటే ఆమె తండ్రి శ్రీనివాసరావు, తల్లి మాధవి ఉద్యోగ రీత్యా హైదరాబాద్ వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. శ్రీనివాసరావు సోదరి దేశరాజు పద్మ కుటుంబం అమలాపురంలోనే నివాసం ఉంటోంది. మిస్ సుప్రనేషనల్ ఆసియా కిరీటాన్ని తన మేనకోడలు ప్రగ్న్య సొంతం చేసుకోవడడంపై పద్మ సంతోషం వ్యక్తం చేశారు. గత ఏడాది ముంబైలో జరిగిన అందాల పోటీల్లో కూడా ప్రగ్న్య లివ మిస్ దివ సుప్రనేషనల్ అందాల విజేతగా నిలిచింది. తద్వారా ఇప్పుడు పోలెండ్‌లో జరిగిన పోటీల్లో ఇండియా తరపున పాల్గొని విజేత అయింది. ఈ అందాల పోటీల్లో మిస్ ఆసియా కిరీటం కోసం 70 దేశాల నుంచి పోటీ పడ్డారని ప్రగ్న్య చెప్పింది. హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్(ఐఎస్ఐఎఫ్‌డీ)లో ప్రగ్న్య ఫ్యాషన్ కోర్సులో శిక్షణ పొంది, ఈ స్థాయి విజేత అయిందని ఆమె తల్లి మాధవి 'సాక్షి'కి చెప్పారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

- ఏర్పాట్లు పక్కాగా జరగాలి
- ఎమ్మెల్సీ తలశిల రఘురాం సూచన
- పనుల పరిశీలన
- జిల్లా అధికారులతో సమీక్ష



హెలిపాడ్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ రఘురాం, కలెక్టర్ శుక్లా

సాక్షి, అమలాపురం: 'మహిళా స్వయంశక్తి సంఘాల సభ్యుల ఖాతాల్లో సున్నా వడ్డీ రాయితీ నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 26న జమ చేయనున్నారు. అమలాపురంలో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న సీఎం పర్యటనను అధికారులు విజయవంతం చేయాలి' అని ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయకర్త తలశిల రఘురాం అధికారులకు సూచించారు. సీఎం సభ ఏర్పాట్ల పరిశీలనకు శనివారం ఆయన ఇక్కడకు వచ్చారు. హెలిపాడ్ ఏర్పాటు చేస్తున్న పోలీసు క్వార్టర్స్ ప్రాంతంతో పాటు సభ జరిగే బాలయోగి స్టేడియాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో రఘురాం సమీక్ష జరిపారు. సీఎం జగన్ పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. వీవీఐపీలకు ప్రొటోకాల్ పాటించాలన్నారు. బారికేడింగ్, గ్యాలరీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. సీఎం పర్యటించే రోడ్లను, సభా ప్రాంగణం వద్ద అప్రోచ్ రోడ్లను పక్కాగా తీర్చిదిద్దాలని రఘురాం సూచించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యాన సభకు వచ్చే మహిళలు కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, కనీస వసతులు కల్పించాలని అన్నారు. వేదిక ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పర్యవేక్షించాలని చెప్పారు. సభాస్థలికి దూరంగా పార్కింగ్ కేటాయించి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సీఎం జగన్ విజ్ఞాపనలు స్వీకరించేందుకు సభా ప్రాంగణం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రఘురాం సూచించారు. సమావేశంలో ఎస్పీ ఎస్.శ్రీధర్, ఆర్‌డీఓలు ఎం.ముక్కంటి, ఎస్ఎస్‌వీబీ వసంత రాయుడు, ఆర్అండ్‌బీ ఎస్ఈ బి.రాము, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు అపూర్వ స్వాగతం పలుకుదాం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్. చిత్రంలో ఎమ్మెల్సీలు సూర్యనారాయణరావు, ఇజ్రాయిల్

అమలాపురం రూరల్: ఈ నెల 26న అమలాపురం వస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలకాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ వైఎస్సార్ సీపీ శ్రేణులకు, డ్వాక్రా మహిళలకు పిలుపునిచ్చారు. సీఎం పర్యటన నేపథ్యంలో స్థానిక సత్యనారాయణ గార్డెన్స్‌లో శనివారం పార్టీ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. మంత్రి విశ్వరూప్‌తో పాటు ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్ పాల్గొని, సీఎం పర్యటనను విజయవంతం చేయడంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కేంద్రమైన అమలాపురంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఈదరపల్లి, నల్లవంతెన, ఎర్ర వంతెనలకు ప్రత్యామ్నాయంగా మూడు వంతెనలు నిర్మించాల్సిన ఆవశ్యకతను సీఎంకు వివరించాలని, నియోజకర్గంలోని ఎస్సీ పేటలు, కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కోరాలని నిర్ణయించారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, ఎంపీపీలు కుడుపూడి భాగ్యలక్ష్మి, ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యులు పందిరి శ్రీహరి రామగోపాల్, గెడ్డం సంపదరావు, కొనుకు గౌతమి, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు సంసాని బులినాని, బొంతు గోవిందశెట్టి, కొనుకు బాపూజీ, బద్రి బాబ్జీ, రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, సెంట్రల్ డెల్టా బోర్డు చైర్మన్ కుడుపూడి బాబు, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి కుడుపూడి త్రినాథ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సరెళ్ల రామకృష్ణ, పట్టణ గృహ సారథుల కన్వీనర్ ఈతకోట శ్రావణ్‌కుమార్, రూరల్ కార్యదర్శి నూదా గణపతి పాల్గొన్నారు.

సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలు నూరు శాతం పంపిణీ

- మూడు నెలల ముందే అందించిన ప్రభుత్వం
- ఉమ్మడి జిల్లాలో 9,19,915 పుస్తకాల సరఫరా



ముమ్మిడివరంలో సెకండ్ సెమిస్టర్ పాఠ్య పుస్తకాలతో విద్యార్థులు, డీఈఓ కమలకుమారి

రాయవరం: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు రెండో సెమిస్టర్ పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం శనివారం పంపిణీ చేసింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా నూరు శాతం పుస్తకాలను విద్యార్థులకు అందజేసి, రికార్డు సృష్టించింది. ఆయా జిల్లా విద్యాశాఖాధికారుల పర్యవేక్షణలో అన్ని పాఠశాలలకూ ఈ పాఠ్య పుస్తకాలను అందజేశారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభించిన జూన్ 12వ తేదీనే జగనన్న విద్యా కానుకలో భాగంగా మొదటి సెమిస్టర్ పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఒకటి నుంచి ఐదు తరగతులకు పాఠ్య పుస్తకాలతో పాటు వర్క్ బుక్స్ అందజేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 26,27,332 పాఠ్య పుస్తకాలు, 5,46,392 వర్క్ బుక్స్‌ను అన్ని పాఠశాలలకూ అందజేశారు. వాస్తవానికి రెండో సెమిస్టర్ పాఠ్య పుస్తకాలను అక్టోబర్ నెలలో పంపిణీ చేయాల్సి ఉంది. అయినప్పటికీ మూడు నెలలు ముందుగానే వీటిని కూడా ప్రభుత్వం సరఫరా చేసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9,19,915 సెకండ్ సెమిస్టర్ పాఠ్య పుస్తకాలను ఒకటి నుంచి తొమ్మిది తరగతుల విద్యార్థులకు అందజేశారు. కోనసీమ జిల్లాలో 3,02,351 మందికి ఈ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఎంపిక చేసిన వంద పాఠశాలలకు ఇండెంట్ల వారీగా పుస్తక గోదాము నుంచి వినూత్నంగా అమెజాన్ పార్సిల్స్ ద్వారా నేరుగా పంపిణీ చేశారు. మిగిలిన పాఠశాలలకు పుస్తక గోదాముల నుంచి ఎండీయూ వాహనాల ద్వారా సరఫరా చేశారు.

డిగ్రీ అడ్మిషన్లకు సన్నాహాలు

- అమలాపురం ప్రభుత్వ కళాశాలలో ఏర్పాట్లు
- వెబ్ ఆప్షన్లకు 4 సహాయ కేంద్రాలు

వెబ్ ఆప్షన్లకు విద్యార్థులు సంప్రదించాల్సిన నంబర్లు

పి.కరుణశ్రీ, వైస్ ప్రిన్సిపాల్	: 79895 99551
డాక్టర్ ఎం.బాలస్వామి, అధ్యాపకుడు	: 94414 81707
డాక్టర్ ఆశిష్‌బాబు, అధ్యాపకుడు	: 99495 95933
మురళీకృష్ణ, సీనియర్ అసిస్టెంట్	: 99516 78760

అమలాపురం టౌన్: జిల్లా కేంద్రం అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సన్నాహాలు మొదలయ్యాయి. దీనికి అడ్మిషన్లు నిర్వహించుకోవాల్సిందిగా తమ శాఖ కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారని ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నరసింహస్వామి తెలిపారు. జిల్లాలోని ఒక్క కొత్తపేట నియోజకవర్గంలోనే ఆలమూరు, రావులపాలెం, కొత్తపేటల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలున్నాయి. పునర్విభజన అనంతరం అమలాపురం జిల్లా కేంద్రం కావడం, ఆలమూరులో అడ్మిషన్లు తగ్గడం వంటి కారణాలతో ఆ కళాశాలను ఇక్కడకు తరలిస్తున్నారు. త్వరలోనే ప్రారంభం కానున్న ఈ కళాశాలను అమలాపురంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల భవనంలోనే ఏర్పాటు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. లేకుంటే ఎస్‌కేబీఆర్ కళాశాలలో ఏదైనా భవనం లేదా మరేదైనా ప్రైవేటు భవనం అద్దెకు తీసుకుని ఏర్పాటు చేయవచ్చని అంటున్నారు. ఈ కళాశాలలో అడ్మిషన్ల కోసం విద్యార్థుల సౌకర్యార్థం 4 సహాయ కేంద్రాలు అందుబాటులోకి తెచ్చారు. అమలాపురంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, జేఎస్ఎన్ జూనియర్ కళాశాల, మామిడికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల, అల్లవరం మండలం గోడి సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలల్లో వీటిని ఏర్పాటు చేశారు. డిగ్రీ అడ్మిషన్లకు ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇచ్చేందుకు ఈ కేంద్రాలు సహాయ పడతాయని రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల రీజినల్ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం తెలిపింది. ఈ సహాయ కేంద్రాలకు ప్రత్యక్షంగా రావడం ద్వారా లేదా ఫోన్‌లో సంప్రదించడం ద్వారా విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నరసింహస్వామి విజ్ఞప్తి చేశారు.

అల్లూరు కుటుంబానికి పూర్తి అండ

- వైఎస్సార్ సీపీ నేత, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి
- కృష్ణంరాజుకు నివాళి
- కుటుంబ సభ్యులకు పరామర్శ

సఖినేటిపల్లి: రాజోలు మాజీ ఎమ్మెల్యే అల్లూరు కృష్ణంరాజు కుటుంబానికి వైఎస్సార్ సీపీతో పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎల్లవేళలా పూర్తిగా అండగా ఉంటారని ఆ పార్టీ ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. సఖినేటిపల్లిలోని నివాసంలో కృష్ణంరాజు కుమారుడు శ్రీనివాసరాజు, భార్య మల్లీశ్వరి, కుమార్తెలను ఆయన శనివారం పరామర్శించారు. అనంతరం కృష్ణంరాజు మృతికి సంతాపంగా జన నీరాజనం పేరిట ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. తొలుత వేదికపై కృష్ణంరాజు చిత్రపటానికి సుబ్బారెడ్డి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తితో ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి అంకితమైన మహోన్నత వ్యక్తి కృష్ణంరాజు అని కొనియాడారు. దళితులు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో శ్రద్ధతో కృషి చేశారని చెప్పారు. డాక్టర్ వైఎస్సార్ మరణానంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబం పట్ల ఎంతో విధేయతతో ఉన్నారని అన్నారు. ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమని సంతాపం తెలిపారు.

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ, తనకు అల్లూరు ఇచ్చిన రాజకీయ జీవితాన్ని ఆయనకే అంకితమయ్యేటట్లు జీవించడమే తాను ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. సీఎం జగన్ ఆదేశాలతో కృష్ణంరాజు అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో పూర్తి చేశామని చెప్పారు. రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు మాట్లాడుతూ, తమ గురువు కృష్ణంరాజు వద్ద మంత్రి వేణు, ఎమ్మెల్యేగా తాను శిష్యరికం చేశామని అన్నారు. మారుమూల పుట్టిన తనను, వేణును అల్లూరు ఉన్నత స్థాయికి తీసుకువెళ్లారని చెప్పారు. చివరి దశలో తాను, వేణు ఆయన పాడె మోసి, చివరి వరకూ వెంట నడిచి గురువు రుణం తీర్చుకున్నామని అన్నారు. కార్యక్రమంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, మాజీ ఎమ్మెల్యేలు గొల్లపల్లి సూర్యారావు, పాముల రాజేశ్వరి, మాజీ ఎమ్మెల్సీ చైతన్యరాజు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణంరాజు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వైవీ సుబ్బారెడ్డి, మంత్రి వేణు, ఎమ్మెల్యే రాపాక తదితరులు

సాక్షి సండే క్లాసిఫైడ్స్




■ VEDA Educational Consultancy: For B.E / B.Tech / B.Pharm / Pharm - D / B.B. A+ M.B.A / M.S Food Science, M.BA / M.Sc / M.A. / Ph.D Seats in AU Campus / Universities / Colleges. Ph : 93475 62708 [V-794575]

■ నిమ్రా ఎడ్యుకేషనల్ సొసైటీ వారి నిమ్రా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్ నందు DMLT/DECG/DCARDIO/DRGA/DOA/ DOM /DANS /DREST /DMST. 2 సం.ల కోర్సులకు ఈ సం. నకు అడ్మిషన్లు జరుగుచున్నవి. Q: Inter Pass & ఒకేషనల్ కోర్సులు SC, ST, BC & మైనార్టీ వారికి జగనన్న విద్యాదీవెన ద్వారా ఉచిత విద్య. ✆ 90103 49334, 94412 50210 [B-190710]

■ ONE SITTING 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA, BCA, MBA, Nursing Pharmacy, Dip. In VET. B.Tech., from Recog., Universities in India. (for Discont.) Exam in August. ✆ : 73383 76874 [R-56]

DISTANCE EDUCATION

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, BLi.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్: 99494 82757, 98495 82043 [V-2014]



■ తక్కువ ధరలో ఇల్లు, స్థలాలు DTCP & RUDA అప్రూవల్ మరియు Flats RJY పరిసర ప్రాంతాలలో హౌసింగ్ లోన్ సదుపాయంతో కలవు. ఫోన్: 83418 54747, 96663 79497 [V-6199]

■ రాజమండ్రిలో ప్రముఖ విద్యాసంస్థకు బొమ్మూరు, వేమగిరి, కాతేరు. దివాన్‌చెరువు ఏరియాల్లో 3 ఎకరాలు వారి స్థలములోనే 1,00,000 Sft గల బిల్డింగ్ కట్టి ఇవ్వదలచిన వారు సంప్రదించండి. ✆ : 93913 31643 [R-6020]

REAL ESTATE WANTED

■ రాజమండ్రి, బొమ్మూరు, వేమగిరి, కాతేరు. దివాన్ చెరువు పరిసర ప్రాంతాల్లో 2 నుండి 5 ఎకరాల్లో పొలం లేక స్థలం అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ : 93913 31643 [R-6021]

GODOWN FOR SALE

■ కాకినాడలో 30 సెంట్లు (1450 చ॥గ॥)లో 8000 చ॥అ॥ మొత్తం లేదా విడిగా (4x365 చ॥ గ॥లు) నెలకు లక్ష పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకం. 2000 వేల నోట్లు అయితే తీసుకోబడును ✆ : 99493 43008 [R-99]

FLAT FOR SALE

■ *** కాకినాడలో మెగా గేటెడ్ కమ్యూనిటీలో Sft. 3,800/-లకే 1,2,3,4 BHK Flats. 80% బ్యాంక్‌లోన్. ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. ✆ : 95152 55355; 99484 68074 [R-1199301]

■ రాజమండ్రిలో 5 ఎకరాల లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్స్‌లో ఎమినిటీస్, క్లబ్ హౌస్, కార్‌పార్కింగ్ ఫ్రీ ఆఫర్‌తో FLATS అమ్మకం. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. ✆ : 81436 58554, 99519 53333 [R-6018]

■ 3BHK Flat 1050Sft. 4th Floor, West Facing available for rent in Rohini Sadan, Valasapakala. Ph: 9989663635 [HA-17270]

■ రాజమండ్రి జె.ఎన్.రోడ్డు AKC కాలేజ్ రోడ్‌లో సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న కొత్త అపార్ట్‌మెంట్‌లో 3000 Sft, E/F, 4 BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. సంప్ర : 98482 72317 [V-2017]

■ కాకినాడ, గాంధీనగర్ మాధవరావు వీధిలో (పాత పోస్టాఫీసు వీధి) A.M.స్వామి ప్యారడైజ్ ఫామ్స్ అపార్టుమెంటు నందు 3 BHK 1800 Sft. & 1856 Sft. ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ (ఫ్లోర్‌కు 2 మాత్రమే) కారు పార్కింగ్‌తో అమ్మకము. Ready to Occupy. 94401 77259 [R-74]

HOUSE FOR SALE

■ మురమళ్ళ గాడిలంక ఈస్ట్‌వెస్ట్ కార్నర్ 6 సెంట్లలో ఫామ్‌హౌస్ అమ్మకానికి కలదు. కాకినాడ ప్రతాప్ నగర్ బ్రిడ్జి 2BHK అపార్ట్‌మెంట్ గ్రౌండ్‌ఫ్లోర్ కార్ పార్కింగ్‌తో అమ్మకము. ✆ : 89856 67211 [R-1199302]

■ RJY నేతాజీ నగర్ 11వ వీధిలో E/N 2B/R గ్రౌండ్, 1st ఫ్లోర్ 116 గజాలు ఇల్లు అమ్మకము. ✆ : 96405 33443, 98666 90041 [R-6012]

■ రాజమండ్రి బొమ్మూరులో హైవేకు అనుకుని జీపీఆర్ రోడ్‌లో 150 చ॥గ॥ స్థలంలో నూతనంగా నిర్మించిన G+1, 2 షాపులు కమర్షియల్ బిల్డింగ్ అమ్మకం. ✆ : 62810 41205 [R-4648]

■ RJY, కొంతమూరు ప్రకాశంనగర్ ఎంప్లాయిస్ కాలనీ, 4th బ్రిడ్జ్ రోడ్ దగ్గర N/F, N/W కార్నర్ 150 గ॥ 2BHK కార్ పార్కింగ్ గల ఇల్లు అమ్మకం. ఫోన్: 98482 29450 H[V-2046]

SITE FOR SALE

■ Kakinada రామారావుపేట Union Bank ప్రక్కన Gowthami Apartment Block -I లో T3 (E/F) 2 BHK (Plinth Area 700 Sq.Ft) 47 Sq yds Undivided Share స్థలంతో అమ్మకమునకు కలదు. ✆: 63013 57363, 63021 11844 [R-1842]

■ రాజమండ్రి - దివాన్ చెరువు హైవేకి దగ్గర్లో 250 చ॥గ॥లు దక్షిణ ఫేసింగ్ స్థలం అమ్మబడును. (గజం 11,000) సెల్: 8885559808, 8885499099. S[C-785907]

PLOT FOR SALE

■ రాజమండ్రి దేవిచౌక్‌కి 200గ॥ దూరంలో పేపరు మిల్లు రోడ్డు ముత్తూట్ ఫైనాన్స్ వెనుక 230 గ॥స్థలం అమ్మకమునకు గాని డెవలప్ మెంట్‌గాని ఇవ్వబడును. Contact No. ✆ : 8143407685/ 94939 40852 [R-5997]

■ ధవళేశ్వరం, ముత్యాలమ్మ నగర్‌లో 4 హౌస్ సైట్స్ మొత్తం 870 చ॥అ॥ (LRS అప్రూవల్) అపార్టుమెంట్ డెవలప్‌మెంట్‌కు లేదా మొత్తంగా గానీ విడివిడిగా అమ్మబడును. ✆ : 62811 75762, గుంటూరు [R-4643]

■ రాజమండ్రి ఎయిర్ పోర్ట్‌కి 5 కి॥మీ॥ దూరంలో బుచ్చింపేట గ్రామంలో గజం కేవలం 3,500/- మాత్రమే. సంప్రదించండి: 90590 91156. [C-1216585]

■ రాజానగరం పల్ల కడియం DTCP లే అవుట్ లో గల స్థలం అతి తక్కువ ధరలకే అమ్మబడును. 100% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9291402666, 9848899362 [G-7446]

■ RJY బొమ్మూరు జంక్షన్‌కు 6KM దూరంలో నెలకు 50 వేలు వరకు అద్దె వచ్చు 14000 SFT షెడ్డు 3000 గజాలు స్థలం అమ్మకంనకు కలదు. 9396660652. [C-785925]

TO-LET

■ ధవళేశ్వరం మెయిన్‌రోడ్‌లో షాప్ (13 అ x 23 అ) అద్దెకు కలదు. ఫోన్ : 92904 60846 [R-5984]

■ జగ్గంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ఎదురుగా హైవేకి దగ్గరలో తూర్పు ఫేసింగ్‌తో 1100 గజాల ఖాళీ స్థలం అద్దెకు కలదు. సంప్ర॥9440911309. [C-785926]



■ అతి తక్కువ వడ్డీతో ఇల్లు, వ్యక్తి గత, టేక్ ఓవర్, మార్టిగేజ్ లోన్స్ కలవు. CIBIL స్కోర్ తక్కువ ఉన్న ఫైనాన్స్ ఇవ్వబడును. ఏజెంట్లు కావలెను. సంప్ర: 7997441253 [P-1167917]


BUSINESS OFFER



■ S.Foundation కంపెనీకి ప్రాతినిధ్యం వహించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కనీస అర్హతను కల్గి మంచి నైపుణ్యం కల్గిన ఏజెంట్స్ కావలెను. జీతం+Incentives ఇవ్వబడును.9045058168. [T-1191473]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ : 9310515624, 8800496710 [DA-38443]

ASTROLOGY



■ ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ వారిచే జ్యోతిష్యంలో డిప్లొమా కోర్సులు తేది.29-07-23 క్లాసులు ప్రారంభము. Ct : (1) గీతా విద్యాలయం, అమలాపురం, 94928 13554. (2) వెంకటేశ్వర నగర్ పార్క్ వద్ద రాజమండ్రి సెల్ : 99666 66659 – J. శ్రీనివాస్, www.icasindia.org [V- 7457]



■ కాకినాడ లోకల్‌లో, డాక్టర్ గారి దగ్గర డ్రైవర్‌గా మరియు P.A.గా వర్క్ చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీషు చదవడం మరియు మాట్లాడగలిగే వ్యక్తి కావలెను. Qlf: Inter (మినిమమ్) ✆ : 86861 28941 [R-1199304]

■ Experienced, Qualified Teachers to teach All Subjects PRIMARY School Maths, PS. Sadhana High School, Tilak St., Kakinada ✆ : 98482 26333 [R-105]

■ పార్ట్‌టైం/ఫుల్‌టైం మంచి ఆదాయం వెల్‌నెస్ ఇండస్ట్రీలో వెల్‌నెస్ కోచ్‌లుగా పని చేయుటకు కావలెను. 18 సం॥లు నిండిన అందరూ అర్హులే. ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర: RJY. ✆ : 80962 25555 [R-1171852]

■ హైదరాబాద్‌లో డాక్టర్ గారి వద్ద అసిస్టెంట్ గా పనిచేయుటకు 40 సం॥ లోపు స్త్రీ అభ్యర్థి కావలెను. జీతం+వసతి, Q: ANM, MLT, or any అనుభవం ఉన్న లేకున్నా. Cont ✆ : 90303 45231 [R-4649]

■ కాకినాడ ఇంట్లో ఉంటూ ఇంటిపని చేయుటకు 30-40 సం॥ ఆడ పనిమనిషి కావలెను. వసతి భోజనం. జీతం కలదు. సెల్ : 96038 18333. [R-1871]

■ జీతం: రూ.20,000/-, 2 వీలర్, 4 వీలర్ టెక్నికల్ ఫీల్డ్‌లో అనుభవం ఉన్న ఆఫీస్ ఇన్‌ఛార్జ్. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. ✆ : 94909 98888 [R-53]

■ రాజమండ్రి నందం గనిరాజు జంక్షన్‌లో ఇండియన్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. కాంటాక్ట్ : 98481 69562 [R-4647]

■ స్టార్ హోమ్‌కేర్ HYD వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీకేర్, ఇంటి / వంట పనికి స్త్రీ/పు కావలెను. జీతం : 16,000/- టూ 30,000/- రూ+భో ఉచితం. ఫోన్: 94904 82881, 94904 62881 [V-794678]

■ కాకినాడ, సూర్యారావుపేట డోర్స్ కంపెనీ నందు పనిచేయుటకు ఆఫీస్ బోయ్ కావలెను. టూ వీలర్ తప్పనిసరి ✆ 88826 56789 [B-227]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383 [G-781708]

■ ప్రముఖ N&N ఫిట్‌నెస్ & సర్జికల్ వారి రాజమండ్రి షోరూంలో వర్క్‌చేయుటకు హెల్పర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 9052311555. [C-785913]

■ Hydలో 24 గం॥ ఇంట్లోనే ఉంటూ వంట, ఇంటి పని, బేబీ కేర్, పేషెంట్ కేర్ చేయుటకు స్త్రీలు కావలెను. వ॥ 18 to 45. జీతం : 15000-25000, భోజన వసతి ఫ్రీ ✆ 73864 44217, 96661 28467 [B-786379]

■ న్యూ బ్రాంచ్ ఆఫీస్‌లో టీం లీడర్స్, రిటైర్డ్, గృహిణులు, స్టూడెంట్స్, నిరుద్యోగులు అర్జెంటు జాయిన్. P/T: 18,500/-, F/T: 23,000/- Work with Team. 6301174077 [G-787592]

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 9676414393. [M-1221463]

■ లక్షణ హోమ్ హెల్త్‌కేర్‌లో పని చేయుటకు అనుభవం గల నర్సులు (ANM/GSM/B.Sc) & కేర్‌టేకర్స్ కావలెను. జీతం + PF + ఉచిత హాస్టల్. సంప్ర: 73373 13349, 73373 13323 [B-344]

■ ప్రముఖ గ్లోబల్ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221346]

■ కన్సల్టెన్సీ కాదు. VIPఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికిM/Fఆయా,నర్సులు,వంట చేయువారు ,RMP& డాక్టర్స్ కావలెను. జీ:12000-35000/-, ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్ : 7995365999 [HA-422]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఫ్రీ వసతి+ భోజనం. జీతం: 18K ఏజెంట్ కమీషన్. 3K. Ph: 9848571888 [HA-424]

■ Required at Kovvur : 1) Diploma (Civil, Mech, EEE) 2) Certified Boiler Operator Interested Candidates may send resume by email to prasadchitta156@yahoo.in [R-1171853]

■ ఇంటర్ ఏదీ గ్రూప్ పాసైన వారికి 100% ఉద్యోగ అవకాశాలు గల జనరల్ నర్సింగ్ (GNM), DMLT, DOA (ఆప్తమాలజీ), డయాలసిస్ మొ॥ పారా మెడికల్ కోర్సుల్లో చేరివెను వెంటనే ఉద్యోగం పొందండి. కాకినాడ. ✆ : 98488 51528, 63054 71254 [R-92]

■ డెలివరీ బాయ్స్ (ఈస్ట్ గోదావరి జిల్లాలోని అన్ని మండలాలకు) కావలెను. జీతం : 13-19 వేలు, బోనస్ : 2 వేలు, మొబైల్ బిల్ : 250, పెట్రోల్ : 3.32 రూ/కి.మీ, ఇన్సెంటివ్స్, PF + ESI కలవు. # Delhivery.com, సెల్ : 8688344059, 9052560690, 7989274184. [A-776790]

■ 17 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో రాజమండ్రి, హైదరాబాద్ మరియు విశాఖపట్టణము నుండి పని చేయుటకు మార్కెటింగ్‌లో 3 సంవత్సరాలు అనుభవం ఉండి మరియు టీమ్ మెంబర్స్ కలిగిన చీఫ్ మేనేజర్స్ కావలెను. ✆ : 94948 45263, 70936 59282 [R-6022]

■ మహర్షి సాంబమూర్తి వికలాంగ బాలికల ఆశ్రమ పాఠశాలలో డిగ్రీ మరియు స్పెషల్ B.Ed., విద్యార్హత కల్గిన, అనుభవము కల్గిన మహిళా అభ్యర్థినులు ప్రధానోపాధ్యాయినిగా పనిచేయుటకు కావలెను. బయోడేటాను జూలై 30 లోగా క్రింది చిరునామాకు పంపవలెను. డో.నెం.15-7బి-2, రోటరీ బ్లడ్‌బ్యాంక్ ఎదురుగా, వెంకట రత్నపురం, కాకినాడ - 533001. సెల్ నెం.: 98483 07906; 98489 68883 msisds90@gmail.com [R-1905]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.